గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్
ANGRAU


# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 07-10-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-10-07 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-10-08 | 2022-10-09 | 2022-10-10 | 2022-10-11 | 2022-10-12 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 12.0 | 22.0 | 15.0 | 20.0 | 20.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 30.0 | 29.2 | 31.4 | 31.8 | 30.0 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 22.0 | 22.4 | 22.8 | 23.0 | 22.6 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 84 | 92 | 86 | 88 | 94 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 78 | 82 | 74 | 68 | 80 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 8.0 | 6.0 | 6.0 | 6.0 | 10.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 290 | 280 | 220 | 170 | 170 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 8 | 8 | 8 | 8 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం వున్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 29-32 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 22-23 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

రాగల అయిదు రోజులలో ఒక మోస్తరు నుంచి అక్కడక్కడ భారీ వర్షం కురిసే అవకాశం వున్నందున వర్షానంతరం పొలాల్లో నిలిచిన నీటిని తీసివేసి శిలీంద్రపు తెగుళ్లు ఆశించకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలి. పురుగు/తెగుళ్ళ నివారణకు మందులు పిచికారి చేయదలచిన రైతులు వర్షం లేని రోజుల్లో మాత్రమే పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ప్రస్తుతం ఆకాశం మేఘావృతమై వుండి వర్ష సూచన ఉన్నందున వరి కోతలు కోసిన రైతులు కళ్లాలపై వున్న ధాన్యాన్ని తడవకుండా ప్లాస్టిక్ షీట్లతో కప్పి భద్రపరచుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం వేరుశనగ కోత చేపడుతున్న రైతులు పొడి వాతావరణం ఉన్న రోజుల్లో కోత చేపట్టి కాయలను బాగా ఆరబెట్టి గింజలో తేమ శాతం 8-9 ఉండేలా చూసి ప్లాస్టిక్ గోతాలలో నిల్వ చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుత వాతావరణం వరిలో కాండం తొలుచు పురుగు మరియు ఆకుముడత పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. • ప్రస్తుతం వరిలో ఎలుకుల బెడద ఎక్కువగా ఉన్నచోట్ల రైతులు విషపు ఎరలను బొరియల్లో ఉంచాలి. ఎరలను బ్రోమోడయలిన్ 2% + 96% వడ్లు + 2% నూనె కలిపి తయారు చేసుకోవాలి. ఈ ఎరలను 10 నుంచి 15 గ్రా. చొ.న బొరియల్లో వుంచి పక్షం వ్యవధిలో మళ్ళీ రెండవసారి వాడాలి. |
| బ్లాక్ గ్రామ్ | • ప్రస్తుత వాతావరణం మినుము మరియు పెసరలో ఆకుమచ్చ మరియు బూడిద తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా మ్యాంకోజెబ్ 2.5 గ్రా. (లేక) క్లోరోథలోనిల్ 2 గ్రా. (లేక) కార్బండిజెం 1 గ్రా. (లేక) థయోఫినేట్ మిథైల్ 1 గ్రా./లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మామిడి | • రాగల అయిదు రోజులలో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం వున్నందున మామిడి రైతులు 10 సం. కంటే తక్కువ వయసున్న మొక్కలకు 1 కి. నత్రజని, 2 కి. బాస్వరం, 1 కి. పోటాష్, ఎరువులను వేసుకోవాలి. 10 సం. కంటే ఎక్కువ వయసున్న మొక్కలకు 2 కి. నత్రజని, 4 కి. బాస్వరం, 2 కి. పోటాష్, ఇచ్చే ఎరువులను వేసుకోవాలి. |
| వంకాయలు | • ప్రస్తుతం కూరగాయ పంటలలో ఆకు తినే పురుగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా క్వినాల్ఫాస్ 2 మి.లీ. (లేక) క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| బొప్పాయి | • ప్రస్తుతం బొప్పాయిలో ఆకు ముడుత ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా డైఫెంతియురాన్ 1.2 గ్రా./లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| టమోటా | • ప్రస్తుత వాతావరణం టమోటలో శిలీంద్రపు తెగుల్లకు అనుకూలం. నివారణగా డైథేన్M-45 3 గ్రా./లీ. (లేదా) కార్బండిజెం 1 గ్రా. /లీ. నీటికి కలిపి పిచికారి చేయాలి. |